విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

జన్‌కో థర్మల్ ప్రాజెక్టులో ప్రమాదం

ఇద్దరు కార్మికులకు గాయాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు:మండలంలోని నేలటూ రు వద్ద ఉన్న ఏపీ జన్‌కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ మూడో యూనిట్ ఏ హెచ్ పి, సి సి ఆర్ వద్ద జరిగిన పేలుడులో వరకవి పూడి గ్రామానికి చెందిన సర్వారెడ్డి సురేష్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, ఆముదాల పా డు చెందిన కార్తికేయకు స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే ఇద్దరు కార్మికులను ప్రాజెక్టు అధికారులు నెల్లూరు వారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సౌకర్యం అందిస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే నేలటూరు పర్యటనకు వచ్చిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విషయం తెలుసుకుని గాయపడిన కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అమ్మవారికి బంగారు కుంధన్ నెక్లెస్ బహూకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చెన్నైకు చెందిన నాయుడు కేశవ రెడ్డి దంపతులు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 275 గ్రాము లు (16లక్షలు) విలువైన బంగారు కుంధన్ నెక్లెస్ సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మ ణ్యం నాయుడు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బు గుంట వెంకటేశ్వర్లు దాతలకు శ్రీ స్వామి అమ్మ వార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అంద ేజేశారు. అనంతరం దాతలను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థిని

విశాలాంధ్ర - కావలి: సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో స్థానిక పాతూరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని ఎన్.యస్విత 989 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని కళాశాల యాజమాన్యం గురువారం తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి యస్విత కు అబినందనలు తెలియజేశారు. ఎంపిసి విభాగంలో పి.దీప్తి 983, ఈ.మేరీ జోన్స్ 983, ఎ.లక్ష్మి ప్రసన్న 981, ఎం.వి.ఎన్.సుశీల్ కుమార్ మార్కులు 981 సాధించారు. బైపిసి విభాగంలో పి.విష్ణు సూర్య ప్రకాష్ 971, కే.వెంకట సుశ్రిత 970, పి.అహ్మద్ ఖాన్ 967 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో ఎ.సౌజన్య 954, బి.ఎన్.వి.అనుషిత 885, ఎ.దివ్య 885 మార్కులు సాధించారు. హెచ్ఈసి విభాగంలో బి.సాహితి మాల 904 మార్కులు సాధించింది. అలాగే జూనియర్ ఇంటర్ లో ఎంపిసి విభాగంలో ఈ.పూర్ణ సన్ని సాయి 463 మార్కులు, బైపిసి విభాగంలో కే.ప్రణీత్ రాజ్ వర్ధన్ 422, సిఈసి విభాగంలో ఓ.నాగేశ్వరి 400 మార్కులు సాధించి టాపర్స్ గా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రు లకు కళాశాల కరస్పాండెంట్, యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది అబినందనలు తెలిపారు.

శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం అల్లిగుంటపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల యన్ యస్ యస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 18 మంది రక్తదానం చేయగా, సుమారు 100 మందికి ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా యన్ యస్ యస్ అధికారి పేరూరి సాయితేజ మాట్లాడుతూ అల్లిగుంటపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా 5వ రోజు రక్తం, రక్తదానం పై అవగాహన, రక్తదాన శిబిరం నిర్వహించమన్నారు. పలువురు గ్రామ యువకులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్లు జానకిరామ్, వెంకయ్య, మల్లికార్జునరావు, కొండయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కావలిలో టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం

- లబ్ధిదారులకు ఇళ్లను అందించనున్న మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర - కావలి : మునిసిపాలిటి పరిధిలోని మద్దూరు పాడులో నిర్మించిన టిడ్కో గృహాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందిం చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడత సుమారు రూ.161.11 కోట్లతో నిర్మించిన 2112 గృహాలను అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చి పేదలకు అందజే స్తున్నారు. పూర్తి స్థాయిలో రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరా, వాటర్ ట్యాంక్ నిర్మాణం, పార్క్ జిమ్ ఏర్పాటు, ఇళ్ళ సముదాయం చుట్టూ ప్రహరీ గోడ మొదలైన అన్ని మౌలిక వసతులతో టిడ్కో ఇళ్లను అధికారులు సుందరంగా తీర్చిదిద్దారు. పేదలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, గతంలో నిలిచిపోయిన అన్ని పనులను పూర్తి చేసి పూర్తిస్థాయిలో వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను కేటా యించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీంతో ఎప్పటి నుంచి ఎదురుచూస్తున్న ఇళ్లను అన్ని వసతులతో తమకు ప్రభుత్వం కేటాయించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అసభ్యకర ఫ్లెక్సీ తొలగించాలి

విశాలాంధ్ర - కావలి: మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ - ఉమెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో మూడువంతుల నగ్నంగా ఉన్న మహిళ ఫోటో ఉందని, ఇది మహిళలకు తలవంపు తెస్తున్నదని, నిర్వాహకులు తక్షణం ఈ ఫ్లెక్స్ ను తొలగించేలా పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద గురువారం డిమాండ్ చేశారు. బాడీ బిల్డింగ్ పోటీ మే 21 న జరగనున్నదని, అప్పటివరకు ఈ ఫ్లెక్సీ ఉంచడం మహిళలను అవమానించ డమేనని ఆమె తెలిపారు.

ఫిషింగ్ జెట్టీ పనులు త్వరలో ప్రారంభం: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మత్స్యకారుల జీవనోపాధికి అవసర మైన ఫిషింగ్ జెట్టి పనులు త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం కడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని నేలటూరు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులకు జీవనోపాధి అయిన ఫిషింగ్ జెట్టి నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో దాని నిర్మాణానికి అవసరమైన పనులు చేపడతామని ఆయన తెలిపారు. ఏపీ జంక్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి, నిర్వాసి తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పటికే 200 మందికి కల్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీలు ఇచ్చారు తప్ప నెరవేసిన దాఖలు లేవన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా మత్స్య కార్యతర ప్యాకేజీ కూడా ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం తమ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని తెలిపారు. ప్రాజెక్టుల ప్రభావిత గ్రామమైన నేలటూరు పంచాయతీ ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని ఈ మేరకు ఇప్పటికే కలెక్టర్ తో చర్చించామన్నారు. ఏపీ జెన్కోలు గత ప్రభుత్వం ప్రారంభిం చిన మూడవ యూనిట్ ఆ ప్రభుత్వంలో పనిచేసిన నాయకులకు కాసులు పంట కురిపించిందని ఆయన విమర్శించారు. ఏపీ జెన్కో లో గురువారం ఉదయం మూడవ యూనిట్ ఏహెచ్పి వద్ద జరిగిన సంఘటనలు ఇద్దరు కార్మికులు గాయపడ్డారని వారికి అత్యవసర చికిత్సలు సైతం చేస్తున్నామని వారు కోరుకునే వరకు పూర్తిగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంచినీటి ప్లాంటును ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, ఎంపీటీసీ సభ్యులు చీకిరి సీనమ్మ, నాయకులు శ్రీ పా రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, ఈపూరు గిరిధర్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, యానాటి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, సర్పంచులు కనకయ్య, అన్నా బత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ, నెల్లూరు శివప్రసాద్, ఈశ్వరయ్య, మౌలాలి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్య సిస్తూ ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరో హిం చడం కష్టమేమీ కాదని ఐపీఎస్ ఆక్టోపస్ డిఐజి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఆయన నగర పంచాయతీలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటర్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. చదువుతోపాటు క్రమ శిక్షణతో మెలగాలన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాల అధిరోహించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఆస్తులు అంతస్తులు సమా జంలో గౌరవాన్ని అందజేస్తుందన్నారు.విద్యతో పేదరికాన్ని జయించ వచ్చారన్నారు.అర్షియా ఇంటర్ మెదటి సంవత్సరం లో 470 మార్కులకు గాను 461 మార్కులు సాదించండలో డిఐజి రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రామకృష్ణ బీవీ రమణయ్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కి కృతజ్ఞతా సభ ఎందుకు?

విశాలాంధ్ర - కావలి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతా సభ ఎందు కు నిర్వహిస్తున్నారో అర్థం కావడంలేదని ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుటూరి బాలగురుస్వామి ప్రశ్నిం చారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చినందుకా? టి.టి.డి. బోర్డు మెంబర్షిప్ ఇచ్చినందుకా? 45 సంవత్సరాలకు పెన్షన్ ఇచ్చినందుకా? రాష్ట్రంలో 2 లక్షల వరకు సెలూన్స్ ఉంటే అరాకొరా షాపు లకు కరెంట్ ఇచ్చినందుకా? 15 నుండి 20శాతం చేదోడు పథకము ఇచ్చినందుకా? కార్పోరేషన్ కు నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపినందుకా ? గత పాలకవర్గములో ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, ద్వారకా తిరుమల ఆలయంలో బోర్డు మెంబర్ను తొలగించినందుకా? దేవాలయాల్లో పనిచేసే క్షురకులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకా? కనీస వేతనం రూ.20,000 చేస్తున్నామని చెప్పి, లోప భూయిష్టంగా జి.ఓ. ఇచ్చినందుకా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.లో ఇ.ఓ. కనుసన్నలలో మా వాళ్ళచేత వెట్టిచాకిరీ చేయించ దానికా? వంశపారం పర్యంగా చేస్తున్న దేవాలయాలలో 65 సంవత్సరములకే రిటైర్ అయినవారి స్థానంలో వారి కుటుంబానికి స్థానం కల్పించి నందుకా? ఏ క్షురకుడైనా చనిపోతే, లేదా ఆరోగ్యం సహక రించ కపోతే అతని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆ ఉద్యోగం ఇచ్చేదీ లేనిదీ తెలుపనందుకా? మీకు పదవులిచ్చి, జీతాలు ఇస్తున్నందుకు కార్పోరేషన్ లో ఉండే వారు కులానికి సేవచేసే విధంగా పనిచేయండని, ఇకనైనా ప్రభుత్వానికి మీ భజన మానుకుని ఇచ్చిన హామీలు అమలు జరిపేందుకు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

మెనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించే మెనిఫెస్టోలో ఇచ్చిన హామిలు నూటికి నూరు శాతం నెరవేర్చిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం చేజర్ల మండలం నాగులవెలటూరు సచి వాలయం పరిధిలోని ఖిల్లుపాడు నాగులటూ రు గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన విస్తృతంగా పర్యటించారు.ఆత్మకూరు నియోజక వర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని పలు మంఢలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమా నులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మొక్క నాటి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక బిట్ 2 పరిధిలోని సచివా లయంలో ఎంపీడీవో పి బజాక్ ప్రవీణ్ తనిఖీ చేశారు సచివాలయ సిబ్బం ది కి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్స్ తప్పనిసరిగా బయోమెట్ హాజరు వేయాలి అన్నారు. ఉదయం 10:30 లకు సచివాలయంలో ఉండాలన్నారు. సర్వేలు 100 శాతం పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రజలకు అందులో ఉండి వారి కి సహకరిస్తూ సమస్యలు సచివాలయం దృష్టికి తీసుకురావాలన్నారు. జగనన్న గృహాలను త్వరలో నిర్మించుకునేలా లబ్ధిదారులకు వాలంటీర్స్ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాదర్ కరిముల్లా, ప్రసన్న, మండల కోఆర్డినేటర్ షేక్ గాజుల ఇమ్రాన్ సచివాల సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

గోపూజతో ప్రారంభమైన మహా కుంభాభిషేకం

ప్రముఖుల ఆధ్వర్యంలో గణపతి పూజ హోమం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జొన్నవాడ గ్రామంలో పినాకిని నదీ తీరాన కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి మహా కుంభాభిషేక కార్యక్రమం గురువారం గోపూజతో అటహాసంగా ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యులు జిల్లా వైసీపీ అధ్యక్షులు, టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి దంపతులు, ప్రముఖ పారిశ్రామి కవేత్త కొలను రాజా రెడ్డి పూజిత దంపతులు, కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా మహా కుంభాభిషేకం ప్రారంభ మైంది. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి శిష్య బృందంతో మొదటిగా గోమా తకు పూజలు జరిపించారు. అనంతరం గణపతి పూజ పుణ్యాహ వాచనం సంకల్పం శాస్త్రవేత్తంగా నిర్వహించారు. గణపతి హెూమాన్ని ప్రముఖుల సమక్షంలో అర్చకులు జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి దంపతులు కొలను రాజారెడ్డి పూజిత దంపతులు సహకారంతో కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగిం ద న్నారు. ఓ పక్క దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాల్లో మరోపక్క మహా కుంభా భిషేకం జరుగుతోందన్నారు. ఆల య అభివృద్ధికి ప్రముఖులు సహకా రం మరువలేనిది అన్నారు. ఇప్పటికే దేవస్థానానికి పెద్ద ఎత్తున నిధులు అందించారని రాబోవు రోజుల్లో సైతం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని దాతల హామీ ఇచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరువాయి పార్టీ నందకుమార్ పాములూరు విమల తిరుమూరు సుప్రజ బట్టేపాటి విజయమ్మ గుమ్మా రఘురామయ్య ముంగర శివకు మార్ కాగోళ్ళు పద్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పలువురు దాతలు ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు అంకురార్పణ

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో రెండవ రోజు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహ ణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు మహా సంకల్పం గణపతి పూజ పుణ్యాహవాచనం అనంతరం అంకురార్పణ నిర్వహిస్తామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

అదనపు తరగతి గదులకు భూమి పూజ

విశాలాంధ్ర -ఉదయగిరి: మండల పరిధిలోని అపసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు మనబడి కార్యక్రమంలో భాగం గా రెండో విడత లో అదనపు తరగతి గదులకు నిర్మాణానికి గురువారం జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజ నేయులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టిం దన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసేందుకు కోట్లాది రూపాయలు నాడు నేడు మనబడి కార్యక్రమంలో ఖర్చుపెడుతోందని తెలిపారు. జగనన్న అమ్మ ఒడి జగనన్న విద్యా దీవెన జగనన్న వసతి కల్పన అనే కార్యక్రమాలు చేపట్టి తల్లిదండ్రుల పై ఉన్న చదువుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన అన్నారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను అందించి తాను పేద విద్యార్థుల పక్షపాతిని నిరూ పిం చారన్నారు. పాఠశాలలో అదనపు భవనాలు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్ది అల్లంతకరమైన విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా పాఠశాలలో నూతన గదుల నిర్మాణం జరగడం సంతోష దాయక మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి వెంకటేశ్వ ర్లు , తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చేజర్ల సుబ్బారెడ్డి, ఉప చైర్మన్ పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంజీవని ఆరోగ్య రథం సేవలు ప్రారంభం

విశాలాంధ్ర- ఉదయగిరి: కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న సంజీవని ఆరోగ్య రథం సేవలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ స్వగ్రామమైన వరికుంటపాడు మండలం ఎర్రం రెడ్డి పల్లి నుంచి సంజీవని ఆరోగ్య రథం సేవలను కాకర్ల సురేష్ జెండా ఊపి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవిని ఆరోగ్య రథం సేవలు నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలు సలహాల మేరకు ఈ రథాన్ని తయారు చేయించామన్నారు. జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మార్కాపురంలో ఆరోగ్య రథంను ఆయన ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. సంజీవిని ఆరోగ్య రథం ద్వారా దాదాపు 200 రకాల రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కంటి పరీక్షలు ఉచితంగా డాక్టరు పర్యవేక్షణలో జరుగుతాయని ఆయన అన్నారు అదేవిధంగా అవసరమైన వారికి ఆక్సిజన్ సదుపాయం కూడా లభిస్తుందని అన్నారు అధునాతనమైన వసతులు తో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అడాక్టర్ నర్స్ ల్యాబ్ టెక్షన్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. వాలంటీర్ సేవలు కూడా రథంలో అందుబాటులో ఉంటాయన్నారు. వ్యాధి నిర్ధారణ అయినవారికి ఉచితంగా మందులు అంది స్తామన్నారు. మొదటి రోజు విద వ్యాధులతో బాధపడుతున్న 167 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 90 మందికి రక్త పక్షులు 62 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు . వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం రైతులకు ఉచితం గా పవర్ స్ప్రేర్స్ గ్రామానికి రెండు చొప్పున అందజేశారు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు జీవనోపాధితోపాటు వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం గ్రామాల్లో అభివృద్ధి పేదలకు సంక్షేమ పథకాలు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించి నియోజకవర్గంలో పలువురు చేత మన్ననలను పొందుతున్న కాకర్ల సురేష్ ను పలువురు పార్టీలకు అతీతంగా అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ దుద్దుకూరు వెంకటరత్నం, సంధి రెడ్డి మాలకొండయ్య, నాదెల రంగ , నాయకులు రాయవరపు మాలకొండ రావు, ఎర్రగుంట్ల చెన్న కృష్ణయ్య, నాదెండ్ల రంగారావు, రావెళ్ళ మల్లికార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బ్రహ్మణులలో పటిష్టమైన నాయకుడు ఉచ్చి

- బ్రాహ్మణ సంఘ నేతలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేష న్: తుమ్మగుంట బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ పిల్లల ఉప నయన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. శంకర జయంతి సంద ర్భంగా తుమ్మగుంట ద్రావిడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉపనయన కార్యక్రమంలో భాగంగా 11 మంది బ్రాహ్మణ పిల్లలకు శాస్త్రోక్తంగా ఉపనాయనాలను ఉచితంగా చేశారు. సం ఘా నికి చెందిన ఎఫ్‌సిఐ కాలనీలోని శ్రీనివాస కళ్యాణ మండపం లో కిక్కిరిసిన బంధు మిత్రుల మధ్య సంఘ కార్యదర్శి మాచవో లు భాస్కర శర్మ నేతృత్వంలో సంఘ పెద్దల పర్యవేక్ష ణలో ఉపనాయనాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సంఘంలో వివిధ రంగాలలో ప్రముఖులను సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లా డుతూ ఈ సన్మానం నాకు వేద పండితుల ఆశీర్వచనం మాత్రమే నని సత్కారం కాదన్నారు. బ్యానర్ తుమ్మగుంట ద్రావిడ సంఘం అయినప్పటికి శాఖా భేదాలు లేకుండా బ్రహ్మణు లందరికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పాటూరు రామ శేషయ్య శర్మ, మాచావోలు కోటేశ్వర శర్మ, జొన్నవాడ గంగా ప్రసాద్, పారా శ్రీధర్, అరిసా రామచంద్ర మూర్తి, భట్టారం శ్రీనివాస శర్మ, గుర్రం సుబ్రహ్మ ణ్యం, మాచవరం గౌరి శంకర్ తదిరులు పాల్గొన్నారు.

గాయపడ్డ జన్‌కో కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా నేలటూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్ లో 27/ 4 /23న 11 గంటల ప్రాంతంలో మూడవ యూనిట్లో సి సి ఆర్ బ్రేకర్ ప్యానల్ వద్ద జరిగిన ప్రమాదంలో జెన్కో కార్మికులు కల్తూరి కార్తీక్ సురేష్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారని వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించి కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండు చేశారు. నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికు లను సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాదు, కార్యదర్శి గోగుల శ్రీనివాసులు జన్కో ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు కే నాగరాజు సిఐటియు మండల కార్యదర్శి గోడ భాస్కరు లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏపీ జెన్కోలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం అయిపోయాయని, భద్రతాపరమైన చర్యలు చేపట్టే దాంట్లో అలసత్వంగా వ్యవహరిస్తు న్నారని, లాభాలే పరమావధిగా భావించి కాంట్రాక్టర్లు సరైన సేఫ్టీ సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి 28 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - మనుబోలు: తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ గూడూరు టౌన్ గురువారం గూడూరు ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మన ఫోటోగ్రాఫర్ గోపి ప్రమా దం లో చనిపోవడం అందరికీ తెలిసిందే. వారి కుటుంబానికి ఏదో విధంగా ఆదు కో వాలని ఉద్దేశంతో అందరూ కలిసి వారి కుటుం బానికి 28 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సమ యంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబానికి ఆర్థిక సహాయం గా 28 వేల రూపాయలను గోపి తల్లి చేతికి గూడూరు ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ మూర్తి,ప్రెసిడెంట్ దయాకర్, వైస్ ప్రెసిడెంట్ గణేష్ ,సెక్రటరీ హరి, జాయింట్ సెక్రెటరీ జాకీర్ , మాజీ మాజీ ట్రెజరర్ ఎస్వి శీను,ఖాదర్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర -ఉదయగిరి: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న బండగానిపల్లి పంచాయతీ బండగానపల్లి మినీ అంగన్వాడి కేంద్రాన్ని గురువారం సచివాలయ సిబ్బంది ఆ పంచాయతీ సర్పంచ్ లక్కు.రమణమ్మ తనయుడు లక్కు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో ఉన్న లబ్ధిదారులతో సచివాలయ అధికారులు మాట్లాడారు. లబ్ధిదారుల సమోదును పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారుల కోసం సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలించారు.రిజిస్టర్ లో ఉన్న వివరాలు కేంద్రం లో ఉన్న స్టాకు పరిశీలించి ఇదే విధంగా కొనసాగాలని అలాగే మెను చార్ట్ గోడకు అతికించాలని సూచించారు.మినీ అంగన్వాడి కేంద్రం కావడం వల్ల అన్ని పనులు ఒకరే చూసుకోవాల్సి ఉంటుందని దానికి తగినట్లుగా కార్యాచరణ రూపొందించుకోవాలని తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రటరీ చినబాబు,డిజిటల్ అసిస్టెంట్ పవన్,మహిళా సంరక్షణ కార్యకర్త సాబియా, అంగన్వాడీ కార్యకర్త గుజ్జుల సుబ్బరత్నమ్మ, బాలింతలు, గర్భవతులు ఉన్నారు.

జగనన్న కాలనీల్లో నిర్మాణపనులు వేగవంతం: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: జగనన్న కాలనీ లేఅవుట్లలో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గృహాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందిం చాలని హౌసింగ్ కార్పొరేషన్ అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ లోని కమిషనర్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ విభాగం అధికారులతో సమీక్షా సమా వేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ ను అధికారులంతా పటిష్టంగా అమలు చేస్తే లక్ష్యాలను సాధించగలమని తెలిపారు. మెప్మా విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ, లబ్ధిదారుల రుణాల మంజూరు ప్రక్రియకు ప్రత్యేక మేళాలు నిర్వహించాలని, మోడల్ గృహాల నిర్మాణాల ద్వారా లబ్ధిదారులను స్వంత నిర్మాణాల దిశగా ప్రోత్సహించాలని సూచించారు. రుణాలు మంజూరైన లబ్ధిదారుల గృహాలను వేగంగా పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల భాగస్వామ్యంతో జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులకు లే అవుట్ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఈ.ఈ నాగరాజు, డి.ఈ లు శ్రీహరి గోపాల్, దయాకర్, ఏ.ఈ లు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కలెక్టర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరినారాయణన్ ను ఆత్మకూరు నియోజకవర్గ శాసనభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు.ప్రధానంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు, అనంతసాగరం మంఢలాలకు సంబంధించి కొమ్మలేరు కాలువ వెడల్పు,అభివృద్ధి కోసం అనంతసాగరం మండలం శంకరనగరం, రేవూరు, మినగల్లు, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు 2013లోనే తమ భూములను అందచేశారని, కాని ఇప్పటి వరకు పరిహారం నగదు అందచేయలేదని, గతంలో కూడా చర్చించామని, దీనిపై అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ కు వివరించారు.కొమ్మలేరు వాగు వెడల్పు కోసం అవసరమైన 178.75 ఎకరాల భూ సేకరణ పనులను అత్యంత వేగంగా నిర్వహించి రైతులకు ఇవ్వవలసిన నష్ట పరిహారం రూ.9.50 కోట్లు వెంటనే అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతసాగరం మండలం కచిరిదేవరాయపల్లి వద్ద గల గుర్రంకాలువ మరమ్మతు కోసం రూ.3.20 లక్షలు మంజూరు చేసేలా కృషి చేయాలని, జలవనరులశాఖ అధికారులకు ఇప్పటికే దాని విషయమై లేఖ అందచేసినట్లు తెలిపారు.లిఆత్మకూరు చెరువుకు రెండవ పంటకు నీరు విడుదల చేయాలని, నీటి విడుదలతో 1600 ఎకరాల్లో పంట సాగు చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ కు వివరించారు. అనంతసాగరం మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్, కళ్యాణ మండపం ఏర్పాటు కోసం సర్వే నెం.910లో య.0.50సెంట్ల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సంగం మండలం గాంధీజనసంఘం, వెంగారెడ్డిపాళెం గ్రామాలలో పలువురు లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, అన్నారెడ్డిపాళెంలో ఇంటి స్థలాల కోసం కేటాయించిన స్థలానికి పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయించేలా చూడాలని, వీర్లగుడిపాడు, గాంధీజనసంఘం గ్రామాల్లో పంచాయతీ నూతన భవనాల నిర్మాణాలు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.ఏఎస్ పేట మండలం శ్రీకొలను ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించాలని, జువ్వలగుంటపల్లి ఎంపీపీ పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణం కోసం మంజూరు చేయాలని, శ్రీకొలను గ్రామంలోని ఎస్సీ కాలనీలో కూలిపోయే దశలో ఉన్న ఇళ్ల కోసం నూతనంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలని కోరారు. మర్రిపాడు మండలం భీమవరం గ్రామంలో నూతనంగా అంగన్ వాడీ పాఠశాల ను మంజూరు చేయాలని, చిలకపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఆట స్థలం ఏర్పాటు కోసం 2.75 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయించేలా చూడాలన్నారు.చేజర్ల మండలం ఆదురుపల్లిలోని ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో విద్యార్థినుల సౌలభ్యంగా ఉండేందుకు తాగునీటి బోరు, షెడ్డు నిర్మాణం, దాంతో పాటు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీపీఐ, సీపీఎం జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలోఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రచార భేరి నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ ,కొండ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంబానీ ఆదానీలకు అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, రైల్వే ఎల్ఐసి , విమానాశ్రయం, ఆర్టీసీ రంగాలను ప్రైవేటీ కరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఇంటి పన్ను తగ్గిం చాలని చెత్తపై పన్ను రద్దు చేయాలని, యూసర్ చార్జీల పేరుతో పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను విడ నాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్, సాంసన్, వెంకీ, మౌలాలి ముఠా కార్మికులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్ లో కృష్ణ చైతన్య విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్ పరీక్ష ఫలితాలలో కృష్ణ చైతన్య విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో సనా ఫాతిమా (హాలు టికెట్ నెంబరు 230813934) 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి టాప రు గా నిలిచింది. నిఖిల (హాలుటికెట్ నెంబరు 2308137771) 463 మార్కులు సాధించి తర్వాత స్థానా న్ని కైవసం చేసుకుంది. సీనియర్ ఎంపీసీ విభాగంలో సువర్ణ (హాలు టికెట్ నెంబరు 2308218038) 1000 మార్కులకు 987 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. దేవి సాయి సుష్మిత (హాలు టికెట్ నెంబరు 2308213701) 986 మార్కులు సాధించి రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి కృష్ణ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఎప్పటిలాగే కృష్ణ చైతన్య విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రానా ప్రమోద రెడ్డి, జూనియర్ కళాశాల డీన్ శిరీష్ బాబు, అకాడమిక్ డీన్ రామ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

147 గ్రామీణ నియోజకవర్గాల్లో వ్యవసాయ ప్రయోగశాలలు : మంత్రి

- ప్రతి జిల్లా కేంద్రంలో ఒక జీవ, సేంద్రియ ఎరువుల నాణ్యత నిర్ధారణ ప్రయోగశాల
- భూమిలో నేల సారం తెలుసుకునేందుకు త్వరలో ప్లాంట్ డాక్టర్ విధానం
- త్వరలో 2వేల గ్రామ వ్యవసాయ సహాయకుల పోస్టుల భర్తీ
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : రైతులకు మెరుగైన సేవలందించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామీణ నియోజక వర్గాల్లో నియోజక వర్గానికి ఒకటి చొప్పున 147 వ్యవసాయ ప్రయోగ శాలలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో రూ. 2.40 కోట్లతో నూతనంగా నిర్మించిన జీవన, సేంద్రియ ఎరువుల నాణ్యత నిర్ధారణ ప్రయోగశాలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లోని మొదటి సారిగా నెల్లూరులో ఈ ప్రయోగశాలను నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ ప్రయోగ శాలలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి అన్నదాతకు అన్ని విధాల అండగా ఉంటున్నారని, 10,778 రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఇతర అన్ని రకాల వ్యవసాయ సేవలు నేరుగా రైతులకు అందు తున్నాయన్నారు. త్వరలోనే అన్ని రైతు భరోసా కేంద్రాలకు శాశ్వత భవన నిర్మా ణాలు పూర్తి చేయనున్నామని, ఇప్పటికే 3000 భవనాలు పూర్తయ్యాయని, మరో నాలుగు వేలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు త్వరలోనే ఖాళీగా ఉన్న 2000 గ్రామ వ్యవసాయ సహాయకుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. రైతులు ఎక్కడా మోస పోకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నాణ్యతను పరీక్షిం చేందు కు గ్రామీణ నియోజకవర్గానికి ఒక ల్యాబ్ చొప్పున 147 ల్యాబ్ లను నిర్మిస్తు న్నామని, ఇప్పటికే 73 ప్రారంభమయ్యాయని, 50 నిర్మాణ దశలో ఉండగా, మరో 24 మొదలు కావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో నాలుగు రీజనల్ కోడింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, అత్యంత గోప్యంగా సేకరించిన శాంపిల్స్ ను పారదర్శకంగా పరీక్ష లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూసార పరీక్షల నిమిత్తం ప్లాంట్ డాక్టర్ విధా నాన్ని త్వరలో తీసుకొస్తున్నామని, తద్వారా ఏ నేలలో ఏ పంట వేయాలో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను పూర్తిగా అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, రైతాంగానికి ఏ లోటు రాకుండా అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తొలుత ప్రయోగ శాలను ప్రారంభించిన మంత్రి అన్ని గదులను పరిశీలించి, వివిధ పరీక్షల నిమిత్తం

ఏర్పాటుచేసిన పరికరాలను, వాటి పనితీరును అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ప్రయోగ శాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మం లో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, డీడీలు శివన్నారాయణ సత్యవాణి, ఏడీలు నరసోజీరావు, శ్రీనివాసులు, కన్నయ్య, ల్యాబ్ ఇంచార్జ్ సుమలత, రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఆదర్శ కళాశాల విద్యార్థుల సత్తా

అభినందించిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థు లు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ప్రతిభ తో తమకు తామే సాటి అని నిరూపించుకున్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రథమ స్థానం దోసకాయల పాటి. మాధురి 981/1000 మార్కులు, ద్వితీయ స్థానం చిలిపి రెడ్డి వైష్ణవి 952/1000, ద్వితీయ సంవత్సరం బైపిసి ప్రథమ స్థానంలో మంగి కృపశామ్యూల్924/1000 మార్కులతో విజయం సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పివెంకటేశ్వర్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఇంటర్‌లో కృష్ణ చైతన్య విజయదుందుభి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్మీడియట్ 2023 ఫలితా లలో జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో కృష్ణ చైతన్య విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఎంపిసి విభాగంలో సనా ఫాతిమా 470 మార్కులకు 465 మార్కు లు సాధించి టాపర్ గా నిలిచింది. నిఖిల 463 మార్కులు, ముని ధరనీష్ 462 మార్కులు సాధించారు. 460 మార్కులు పైన 10 మంది, 450 మార్కులు పైన 42 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంపిసి లో సువర్ణ 1000 మార్కులకు 987 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. దేవిసాయి సుష్మిత 986 మార్కులు ఖాదర్ మస్తాన్, కృతిక 985 మార్కులు, మానస 984 మార్కులు సాధించారు. 980 మార్కులకు పైన 11 మంది విద్యార్థులు 970 మార్కులకు పైన 51 మంది విద్యార్థులు సాధించారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణ చైతన్య, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాపర్స్ గా నిలిచి అద్భుత ప్రతిభ కనబరిచడం సంతోషదాయకమని డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాన్ని ఇచ్చి అభినందిం చారు. ఈ ఫలితాలు సాధించడంలో కృషిచేసిన అధ్యాపక బృందానికి, అడ్మిన్ సిబ్బందిని వారు అభి నందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పటిష్టమైన విద్యా ప్రణాళిక అను భవజ్ఞులైన అధ్యాపక బృందం, ఒత్తిడిలేని విద్య విధానంతో ఈ ఫలితాలు సాధించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి, జూనియర్ కళాశాల డీన్ సురేష్ బాబు, అకాడమిక్ డీన్ రాంగోపాల్ రెడ్డి, అడ్మిన్ పాయసం రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో మనుబోలు మండలం ఫస్ట్ బోలా శ్రావ్య

విశాలాంధ్ర-మనుబోలు: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మనుబో లు మండలం లోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియ ట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న కాగిత లాపూర్ గ్రామానికి చెంది న బీజేపీ జిల్లా నేత బోలా శ్రీను , భువనేశ్వరి దంప తుల సరస్వతి పుత్రిక బోలా శ్రావ్య 470 మార్కులకు 453 మార్కులతో మనుబోలు మండలం మొత్తానికి ప్రథమ శ్రేణిలో నిలిచిం ది. అంతే కాకుండా గత 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కూడా మనుబోలు ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలు ర ఉన్నత పాఠశాలలో మండలానికి ఫస్ట్ వచ్చింది. బోలా శ్రావ్య ముందుగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని, కేక్ కట్ చేసి స్వీట్స్ ను అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ 10వ తరగతి,ఇంటర్, పబ్లిక్ ఫలితాలలో ప్రథమ శ్రేణిలో నిలుస్తూ కాగితలాపూర్ గ్రామం పేరును జిల్లా స్థాయిలో మారుమోగేటట్లు చేస్తున్న మా గ్రామ సరస్వతి పుత్రిక బోలా శ్రావ్య అంటూ సంబరాలు చేసుకున్నారు.

పెంచల కోన బ్రహ్మోత్సవాలకు రండి

సజ్జల రామకృష్ణారెడ్డిని ఆహ్వానించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజకవర్గం లోని రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మే ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరిగే పెంచలకోన బ్ర హ్మోత్స వాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు (ప్రజా వ్యవహారాలు)సజ్జల రామకృష్ణ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బ్రహోత్సవాలకు ఆహ్వానించి, స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందించారు.

సాంకేతిక పరంగా టిడిపి కార్యకర్తలు ముందు ఉండాలి

- టిడిపి సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పెరుగుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా సాంకేతిక తను టిడిపి నేతలు కార్యకర్తలు అందిపుచ్చు కోవాలని, ఆర్‌టిఎస్ తో పాటు టిడిపి అధ్వర్యంలో ఉన్న యాప్స్ నిర్వహణ మొద లైన వాటిని ప్రజలోకి తీసుకెళ్లాలని టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో, ఐటిడిపి ఆధ్వర్యంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. నెల్లూరు పార్లమెంట్ ఆర్‌టిఎస్ ట్రైనర్ గొట్టిపాటి మనోరమ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఆర్‌టిఎస్, టిడిపి యాప్ ల నిర్వహ ణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజ ల్లో కి తీసుకుని వెళ్లేలా యాప్ లను వినియోగించు కోవాలన్నారు. సోషల్ మీడియా వేగం గా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ టెక్నాలజీని ఉప యోగించు కొని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు, ముఖ్య నేతలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐటీడీపీ జిల్లా ప్రెసిడెంట్ రసూల్, సిటీ అధ్యక్షులు సుధాకర్ రాజు, నగర అధ్యక్షుడు మామి డాల మధుతోపాటు మాజీ కార్పొరేటర్లు పీట్టి సత్య నాగేశ్వర్ రావ్, కువ్వారపు బాలాజీ, కప్పిర శ్రీనివాసులు , మల్లికార్జున్, జాఫర్ షరీఫ్, జహీర్, ప్రశాంత్, ఖాదర్ బాషా, సీనియర్ నేతలు క్లస్టర్ ఇన్చార్జిలు బూతు కన్వీనర్లు, పార్టీ యాక్టివ్‌గా ఉండే యువత పాల్గొన్నారు.

ఇంటర్‌లో శివ సాయి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కలువాయి లోని శివ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ప్రథమ స్థానం కె. కవిత 462/470 మార్కులు, ద్వితీయ స్థానం బి. అనూష 451/470, ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానం ఎన్. పూజిత 960/1000 మార్కు లు, ద్వితీయస్థానం ఎన్. రేవతి 944/1000 మార్కులు సాధించారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపల్ పి. శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ కళాశాల ఏవో పిచ్చి రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ వశిష్ఠ ప్రభంజనం

విశాలాంధ్ర - కావలి: ఇంటర్మీడి యట్ ఫలితాలలో స్థానిక పుల్లారెడ్డి నగర్ లోని శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల మరో సారి చాటి ప్రభంజనం సృష్టించింది. ఫస్టియర్, సెకండియర్ లలో అన్ని విభాగాల్లో అత్యధిక మార్కు లు సాధించి చరిత్ర తిరగరాసింది. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్. మేఘన 987, పి. లక్ష్మీ శ్రావణి 983, బైపీసి విభాగంలో లోక హితైషి 983, ఎంఈసి విభాగంలో కే. మహేంద్ర రెడ్డి 972, సిఈసి విభాగంలో జి. శ్రావణి 967 మార్కులు సాధించి టాపర్స్ గా నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి లో ఎండి. మహిత లక్ష్మీ నిషిద 465, ఏ.వి.ఎస్. మహిత శ్రీ 464, పి. సాయిచరిత 464, పి. హర్షిత్ కుమార్ 464, సిహెచ్. లిఖిత 463, జి. జిగ్నేష్ 462, పి. శ్రీనవ్య 461, షేక్ సానియా కౌసర్ 460, జెవి. నాగ చతుర్య 460, కే. మానస 460, బైపీసి విభాగంలో టి. తేజస్విని 429, షేక్ దనీషా 423, ఎంఈసి విభాగంలో సి. చరణ్ ప్రీతి 449, సిఈసి విభాగంలో 398 సాధించి టాపర్స్ గా నిలిచారు. గురువారం కళాశాల లో విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోట సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ అన్నీ విభాగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధించి వారి ఆదరాభి మానాలు చూరగొన్నారు. కృషి చేసి భవిష్యత్ లో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా మన పట్టణంలోనే ఏర్పాటు చేసి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న కాలేజీ ని ఆదరిం చాలన్నారు. గత ఏడాది నుండి జెఈఈ మెయిన్స్, నీట్ లకు కూడా శిక్షణ ఇస్తున్నామని వాటిలో కూడా విద్యార్థులు సత్తాచాటడం తథ్యమని తెలిపారు. సామాన్య విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులు, ఇతర సిబ్బందికి పేరుపేరున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొహమ్మద్ అల్తాఫ్, అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఉప్పాళ్ళ రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేయర్ పై దాడి సభ్య సమాజం తలదించుకునేలా చేసింది కొందరు వైసిపి కార్పొరేటర్ల తీరు దుర్మార్గం

బిజెపి జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా నెల్లూరు నగర మేయర్ గిరిజన మహిళ పట్ల కొందరు వైసిపి కార్పొరేటర్ల తీరు సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని బిజేపీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేయర్ పై దాడిని బిజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వైసీపీ పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలు, బీసీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. గిరిజన మహిళ మేయర్ కాళ్లకు అడ్డంగా కూర్చుని చీరలాగే ప్రయత్నం చేశారని వీడియోలకు కూడా ఇది అందలేదన్నారు. ఇంతకన్నా ఘోరమైన ఘటన ఇంకొకటి లేదన్నారు.

పేదల డాక్టర్ చిల్లకూరుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి: విద్య, వైద్య రంగా లకు డాక్టర్ సి.ఆర్ రెడ్డి అందించిన సేవ లు అజరామమని రెడ్ క్రాస్ చైర్మన్ దాకా రపు రవిప్రకాష్ పేర్కొన్నారు. గురువారం ప్రముఖ రొటేరియన్, గూడూరు రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి సంతాపసభ రెడ్ క్రాస్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా జిల్లాలోని పేద ప్రజ లకు వైద్య సేవలందించిన డాక్టర్ చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి గూడూరు లో పలు విద్యాసంస్థలకు, మహిళా కళాశాలకు అండగా నిలిచారని తెలిపారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం వ్యవస్థాపకులు చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డికి స్వంత తమ్ముడని, ఆయన లాగే రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ ల ద్వారా ప్రజలకు సేవాలందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యు లు డాక్టర్ బెజవాడ రవికుమార్, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నఆంజనేయులు, కలికి శ్రీహరి రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వ ర్లు, బి.యస్ ప్రసాద్, జమున, పద్మావతి పాల్గొన్నారు.

ఐటిడిపి సిటీ అధ్యక్షులుగా సుధాకర్ రాజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఐటిడిపి సిటీ అధ్యక్షులుగా సుధాకర్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. సుధాకర్ రాజును సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభినందించారు. పార్టీ బలో పేతం కోసం సుధాకర్ రాజు విశేషంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. యువత ను, పార్టీలో ఉన్న నేతల్ని కలుపుకు పోయి టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చెయ్యాలని కోటంరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు.

29న దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -లింగసముద్రం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 29న కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని లింగసముద్రం సీపీఎం కార్యవర్గ సభ్యులు సిహెచ్ రాఘవులు సిపిఐ కార్యదర్శి బి సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మతోన్మాదం వైపు దేశాన్ని తీసుకువెళుతుందని అన్నారు ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ సంస్థలను చేస్తూ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ కార్మికుల జీవనాన్ని నరకం చేస్తోందన్నారు. ఈ ధర్నాలో ప్రజల కోసం, దేశ రక్షణ కోసం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు రైతు సంఘం జాతీయ నాయకులు రావుల వెంకయ్య, సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, సిపిఐ నాయకులు పి మాల కొండయ్య, భూసి సురేష్, ఐటియుసి నాయకులు ఆనందమోహన్, సిపిఎం నాయకులు మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, ముప్పరాజు కోటయ్య , జి వెంకటేశ్వర్లు తదితరులు ఈ బహిరంగ సభలో ప్రసంగిస్తారని, కార్మికులు, కర్షకులు రైతులు, యువత అదే సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు మే నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరుగు పెంచల కోన బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని, మాజీ మంత్రి, వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డిని, నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, ఆనం విజయ కుమార్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ ని , జిల్లా ఎస్పీని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదంను అందించి పెంచలకోన దేవస్థాన చైర్మన్ చేన్ను తిరుపాలు రెడ్డి, దేవస్థానం ప్రధాన అర్చకులు సీతారామయ్యస్వాములు ఆహ్వానించారు.

క్యాన్సర్ హాస్పిటల్‌లో మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ద్వారా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ సిబ్బంది సేవా దృక్పథంతో క్యాన్సర్ చికిత్స పొందుతున్న బాధితులకు, వారి సహాయకులకు 400 మజ్జిగ పేకెట్లను, 200 లీటర్ల మంచి నీటిని అందించారు. డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రతిరోజు 2,000 రూపాయలు ఖర్చు అవుతుందని దాతలు సహృదయంతో ముందుకు రావాలని కోరారు. రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పిలుపు మేరకు స్పందించి సేవ కార్యక్రమాలలో పాలుపంచుకోడం ఆనందకరంగా ఉందని రెడ్ క్రాస్ జిల్లా శాఖ సిబ్బంది తెలిపారు. రిటైర్డ్ లెక్చరర్ మదురాంతక నళిని ఈ కార్యక్రమాన్ని చూసి స్పందించి వెంటనే వారి కుటుంబం తరుపున రూ.8000ను మజ్జిగ చలివేంద్రం కోసం అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ దాసరి రాజేంద్ర ప్రసాద్ దాతలైన రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ సిబ్బంది మాట్లాడుతూ వేడి గాలులు (హీట్ వేవ్స్) వల్ల అత్యధిక ఉష్ణోగ్రత నమోద వుతున్న తరుణంలో వడదెబ్బ, స్పృహకోల్పోవడం మృత్యువాత పడే అవకాశం అధికంగా ఉన్న తరుణంలో తగు జాగ్రతలు తీసుకోవాలని కోరారు.

ఇంటర్‌లో మున్సిపల్ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

అభినందించిన కమిషనర్ వికాస్ మర్మత్

Sr Bipc sk sadiya 975

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరే షన్: 2023 ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు మున్సిపల్ జూని యర్ కళాశాలలో అత్యు న్న తమైన ఫలి తాలు సాధించిన విద్యార్థి నీ, విద్యార్థులకు నగర పాలక కమిషనర్ వికాస్ మర్మ త్ అభినందించారు. సీనియ ర్ ఇంటర్ ఎం°సి, బైపీసీ విభాగంలోఎస్‌కె హమీదాపర్వీన్ - 981, ఎస్‌కె షీరిన్ - 979, ఎస్‌కె సాది య - 975 , ఆర్ త్రివిక్రమ్ - 960, ఎం. మానస్ కుమార్ - 955 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపిసి, బైపీసీలో ఎస్‌కె హుస్నా తబుసం - 436, ఎస్‌కె నూర్ ఫాతిమా - 432, ఎస్‌కె సుమయ - 429, ఎస్‌కె మిస్బా మాహిన్ - 421, కె.జోయల్ సునాథ్ - 419, ఎస్‌కె మదిహ -419, వి. దీక్షిత - 419, మార్కు లు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా కార్పొరేషన్ కళాశాలలను ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు నిలిపారని ప్రశంసించారు. వారి తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేషన్ కళాశాలలో ఇంకా మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఫ్రీ ఎడ్యుకేషన్ అందిస్తున్న కార్పొరేషన్ కళాశాలలో తమ పిల్లలను తల్లిదండ్రులు చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

ఈద్గా లోని తుమ్మ చెట్లకు బహిరంగ వేలంపాట

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని అగర్త కోటలో ని ఈద్గా (ముస్లీం ల ప్రార్థనా మందిరం) లో కర తుమ్మ కంపచెట్లు పెరిగి ప్రార్థనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కరంగా వుందని వక్ఫ్ బోర్డు ఇనంస్పెక్టర్ అహమద్ కు తెలియపరిచారని రాపూరు మత పెద్దలు, ముస్లిం పెద్దలు అందరూ కంప చెట్లు తొలగించాలని తెలపడంతో ముస్లీం పెద్దలతో ఈద్గా కమిటీ మాజీ చెర్మన్ ముక్తార్, షాదీ మంజిల్ చైర్మన్ గౌస్ పీర్, ఉపాధ్యక్షులు చిన్న మస్తాన్, కమిటీ సభ్యులతో చర్చించి మే నెల 18 వ తేది ఈద్గా(ప్రార్థన మందిరం) లోని తుమ్మ చెట్లు (కంప)కొట్టు కొనుటకు బహిరం గ వేలం పాట నిర్వహిస్తామని ఈద్గా కమిటీ చెర్మన్ పఠాన్ బాబు వైస్ చెర్మ న్ ఖాజా వలి తెలిపారు.

వక్ఫ్ బోర్డు అస్థుల ఆక్రమణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని అగిర్తకోటలోనిఈద్గా(ప్రా ర్థన మందిరం)మేనేజింగ్ కమి టీకి సుర్నావలిదర్గా, ఇస్మాయిల్ షా దర్గా వక్ఫ్ బోర్డు (ముస్లీం మైనార్టీలకు చెందిన) ఆస్థి కూడా ఈద్గా కమిటీ రక్షణలోనె వుంది. అయితే సంరక్షకుడుగా ఉండా ల్సిన దర్గా ముతావలిగా పనిచేసే వ్యక్తి వక్ఫ్ బోర్డు ఆస్థులను ఆక్రమించి , దర్గా ముఖ ద్వారం ముందు పార్కింగ్ కోసం వదిలి వున్న స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి కొట్లు నిర్మాణం చేపడుతుండగా ఈద్గా కమిటీ చైర్మన్ పటాన్ బాబు (కోకిల), ఉపాధ్యక్షులు ఖాజా వలి,కమిటీ సభ్యులు,షాది మంజిల్ చెర్మన్ గౌస్ ఫీర్,ఉపా ధ్యక్షులు చిన్న మస్తాన్ మత పెద్దలు ముస్లీం సోదరులు కల సి అడ్డుకున్నారు.ఈ సందర్భం గా మాజీ ఈద్గా కమిటీ చైర్మన్ ముక్తియార్ మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల ఆస్తికి సంరక్షకు డుగా ఉండాల్సిన దర్గా ముతావలి వక్ఫ్ బోర్డు ఆస్థులను ఆక్రమించడం సరి కాదని ఆ అక్రమ కట్టడాలను నిలిపివేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా క మిటీ చైర్మన్ పటాన్ బాబు, కమిటీ సభ్యులు మతపెద్దలు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి మాలదారుల ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని చుండి గ్రామంలో మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మాల ధరించిన దత్తాత్రేయ స్వాములు బుధవారం చుండి అంకమ్మ తల్లి దేవాలయంలో కలిశాలు కట్టుకొని ప్రత్యేక ఉత్సవ పూజా కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లో దత్తాత్రేయ మాల ధరించిన 30 మంది మాలదారులు మేళతాళాల నడుమ బాణ చంచాల నడుమ గ్రామంలో ఊరేగింపు గా బయలుదేరి మొగిలిచర్ల శ్రీ దత్తాత్రే య స్వామి వారి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువు లు మాలదారులకు మాలలు వేసి ఆశీర్వ వచనం తీసుకున్నారు. ఈ సందర్భం గా గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవికాల విపత్తు సంసిద్ధతలో రెడ్ క్రాస్ బృందాలు

- చలివేంద్రం ప్రారంభించిన ఆర్డీవో

విశాలాంధ్ర - కావలి: వేసవిలో సంభవించే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు విపత్తు నిర్వహణలో శిక్షణ పొందిన వాలంటీర్లను సంసిద్ధం చేసినట్లు రెడ్ క్రాస్ డివిజన్ అధ్యక్షులు, రెవెన్యూ డివిజన్ అధికారి వి.కె శీనానాయక్ పేర్కొన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద కావలి రెడ్ క్రాస్ ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్నిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రకృతి వైపరీత్యాలతో పోలిస్తే, వేసవికాలంలో సంభవించే మరణాలు ఎక్కువ అని అన్నారు. వేసవి సెలవులలో తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా పిల్లలను సముద్రతీరానికి వెళ్లేందుకు, చెరువులు, గుంటలలో ఈత కొట్టేందుకు అనుమతించకూడదన్నారు. అగ్నిమాపక దళాలకు తమ రెడ్ క్రాస్ వాలంటీర్లు చేదోడుగా ఉంటారని ఆర్డీవో పేర్కొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా ఇంచార్జి చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఆర్డీవో శీనానాయక్ సూచనల మేరకు పట్టణంలో ఇప్పటికి రెండు చలివేంద్రాలు ప్రారంభించామని అన్నారు. తమ ఇంటిలోని శుభకార్యాలు, పుట్టినరోజుల సందర్భంగా బాటసారులకు మజ్జిగ పంపిణి చేయాలని పిలుపునిచ్చారు. అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ నిర్జలీకరణ కారణంగా వడదెబ్బ మరణాలు సంభవిస్తాయని, ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు వీధుల్లో తిరుగకూడని, అత్యవసరమైతే గొడుగు, టోపీ వంటివి ధరించి మాత్రమే బయటకు రావాలని అన్నారు. మంచినీరు అధికంగా సేవించాలని, మంచినీటి సీసాను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకరపు రవిప్రకాష్, కార్యదర్శి గంధం ప్రసన్నంజనేయులు, కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, మొగిలిశెట్టి జమున, బి.యస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో ముఖాముఖి: తహశీల్దారు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కలువాయి మండలంలోని మాద న్న గారి పల్లి గ్రామ పంచాయతీ సచివా లయంలో రైతులు సంబంధించి భూరీ సర్వే గురించి రైతు లతో తహశీల్దారు పసుపు లేటి సుబ్రహ్మణ్యం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు భూ రీసర్వే రైతు లం దరూ సద్వినియోగం చేసుకోవాలని అందులోనే భాగంగా గురువారం రోజు మాదన్న గారి పల్లి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం పక్కాగా భూ సర్వే నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వపథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్విని యోగం చేసుకోవా లని బిజేపీ నాయకులు ఎస్ఎస్ఆర్ నాయు డు అన్నారు. కలువాయి మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్.ఎస్.ఆర్. నాయుడు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రాంతంలో అనేక సమస్యలు పరిష్కారం కావాలని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేని తిరుపతి పార్లమెంట్ ఎంపీని, బిజెపి అభ్యర్థిని గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్య క్షులు ఈతముక్కల యోగేశ్వర రావు, తిరుపతి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు నరేష్, జిల్లా ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు పగిడి పెంచల ప్రసాద్, మండల అధ్యక్షుడు దండు పెంచలయ్య మండల ప్రధాన కార్యదర్శి గొంది మల్లి కార్జున, చంద్రమోహన్ చౌదరి, మండలంలోని ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.